శ్రీ మహాగణాధిపతయే నమః | శ్రీ గురుభ్యోనమః | శ్రీ మహాసరస్వత్యైనమః



శ్రీ ప్రణవపీఠ వ్యవస్థాపకులు, అభినవశుక, ప్రవచననిధి

పూజ్య గురువులు

# బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారిచే

అందించబడిన శ్రీ పద్మపురాణాంతర్గత



# శ్రీ గణనాయకాష్టకం

## ఫలశ్రుతి

ॐ ఈ స్తోత్రాన్ని భక్తి పూర్వకంగా చదివితే సర్వసిద్ధులు పొందుతారు. రుద్రలోకంలో పూజింపబడతారు.

ॐ ఏడు జన్మలలో ఎప్పుడూ దరిద్రులు అవరు. నిత్యపారాయణ వల్ల వచ్చే జన్మలో మహారాజులు మరియు మహారాజ్ఞిలు అవుతారు.

ॐ పారాయణ చెయ్యుటమే కాకుండా, వినటం వల్ల మూడు లోకాలు వశం అవుతాయి.

ॐ నిత్యం నందీశ్వరుని ముఖం నుండి వచ్చే స్తోత్రము ఇది. "గణానాం త్వా" అనే వేదమంత్రమును లక్షసార్లు చేస్తే వచ్చే ఫలితం, ఈ స్తోత్రం ఒక్కసారి పారాయణ చేస్తే లభిస్తుంది.

ॐ ఏ మాసంలో అయినా, కృష్ణ పక్షం, శుక్లపక్షంలో చతుర్థినాడు భక్తితో తెల్లవారుజామున చదివితే వారి కార్యక్రమములు స్వయంగా గణపతి నెరవేరుస్తాడు, విఘ్నాలు ఉండవు, 3 లోకాలు వశం అవుతాయి.

ॐ విద్యార్థులకు లౌకిక విద్యలే కాకుండా వేద శాస్త్ర విద్యలు కూడా వస్తాయి, ఇంకా అనేక కళలలో శిల్పకళలు, గాత్రం (గొంతు) అద్భుతంగా తయారై అన్నిటా విజయం కూడా లభిస్తుంది.

ॐ పెళ్లి కావలసిన వారు శ్రద్ధాసక్తులతో చదివితే మంచి సంబంధం వస్తుంది.

ॐ ధర్మంతో కూడిన ప్రభుత్వ అధికారం వస్తుంది. వంశానికి కీర్తి తెచ్చిపెట్టే కొడుకులు పుడతారు.

ॐ రోగాలు ఉండవు, గ్రహబాధలు తొలగుతాయి. ఆడవారికి వైధవ్యం భవిష్యత్తులో ఉండదు.

ॐ జన్మజన్మలలో శుభాలు కలుగుతాయి. వరుసగా 9 రోజులు భక్తితో, నమ్మి పారాయణ చేస్తే గణపతి దివ్యానుగ్రహం కలుగుతుంది.

https://youtube.com/c/BrahmasriVaddipartiPadmakarOfficial
Subscribe Youtube Channel Brahmasri Vaddiparti Padmakar Official
Join WhatsApp Satsang Group

# సాక్షాత్తు పరమేశ్వరుడు ఇచ్చిన గణనాయకాష్టకం

(పద్మపురాణం, సృష్టి ఖండము, 64వ అధ్యాయం నుండి శక్తివంతమైన పరమపుణ్య స్తోత్రం)

**వ్యాస ఉవాచ:**

పునరన్యత్ ప్రవక్ష్యామి స్తోత్రం గణాధిపస్యచ | సర్వసిద్ధికరం పూతం సర్వాభీష్ట ఫలప్రదం | 1 |

ఏకదంతం మహాకాయం తప్తకాంచనసన్నిభం | లంబోదరం విశాలాక్షం వందేహం గణనాయకం | 2 |

ముంజకృష్ణాజినధరం నాగయజ్ఞోపవీతకం | బాలేందు కళికామౌళిం వందేహం గణనాయకం | 3 |

సర్వవిఘ్నహరం దేవం సర్వవిఘ్నవివర్జితం | మూషకోత్తమమారుహ్య దేవాసుర మహాహవే | 4 |

యోద్ధుకామం మహాబాహుం వందేహం గణనాయకం | అంబికాహృదయానందం మాతృకాపరివేష్టితం | 5 |

భక్త (క్తి) ప్రియం మదోన్మత్తం వందేహం గణనాయకం | చిత్రరత్నవిచిత్రాంగం చిత్రమాలావిభూషణం | 6 |

కామరూపధరం దేవం వందేహం గణనాయకం | గజవక్త్రం సురశ్రేష్ఠం చారుకర్ణవిభూషితం | 7 |

పాశాంకుశధరం దేవం వందేహం గణనాయకం | యక్షకిన్నరగంధర్వైః సిద్ధవిద్యాధరైస్సదా | 8 |

స్తూయమానం మహాదేహం వందేహం గణనాయకం | గణాష్టకమిదం పుణ్యం భక్తి తో యః పఠేన్నరః | 9 |

సర్వసిద్ధిమవాప్నోతి రుద్రలోకే మహీయతే | న నిస్వతాం తథాభ్యేతి సప్తజన్మసు మానవః | 10 |

య ఇదం పఠతే నిత్యం మహారాజో భవేన్నరః | వశ్యం కరోతి త్రైలోక్యం పఠనాత్ శ్రవణాదపి | 11 |

స్తోత్రం పరం మహాపుణ్యం గణపస్య మహాత్మనః | 12 |

**ఇతి శ్రీ పద్మమహాపురాణే ప్రథమే సృష్టిఖండే గణపతిస్తోత్రం నామ చతుషష్టితమోధ్యాయః**

సర్వం శ్రీ గురుచరణారవిందార్పణమస్తు    బలం గురోః ప్రవర్ధతాం    సమస్త లోకాః సుఖినో భవంతు

https://youtube.com/c/BrahmasriVaddipartiPadmakarOfficial
Join WhatsApp Satsang Group
YouTube Subscribe Youtube Channel Brahmasri Vaddiparti Padmakar Official